
# అమ్మంటే నాకెంతో ఇష్టం!



★


* రచన : శ్రీ పేరిచర్ల రామకృష్ణరాజు *


'అమ్మా!'

అప్పుడే కాన్వెంటునుండి వచ్చిన వాసు వంక ఎందుకు అన్నట్లు చూసింది వంట చేస్తూన్న సరళ.

'అమ్మా! పరీక్షల్లో నాకు ఫస్ట్ క్లాస్ వచ్చింది' ఆనందంతో నవ్వుతూ చెప్పాడు.

'అఘోరించావులే! వెధవ మార్కులు నువ్వూను' కోపంగా అంది సరళ.

ఎంతో సంతోష పడుతుందనుకున్న తన తల్లి కోపంగా వుండటంతో వాసులో నిరుత్సాహం పూర్తిగా ఆక్రమించింది.

'అమ్మా ఆకలి!' నీరసంగా అన్నాడు వాసు.

'మళ్ళీ ఇంకోసారి అమ్మా...అమ్మా అన్నావంటే చంపుతాను.'

తల్లి కోప్పడటంతో ఏడుపు ముఖం పెట్టాడు వాసు.

'నువ్వు ఏడ్చి గీ పెట్టినా సరే నీకు ఇవాళ అన్నం పెట్టేది లేదు! అమ్మ అని అనొద్దని ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవే!'

'అమ్మా అని పిలవటం నాకు ఇష్టం!'

వేలెడంతలేవు! ఇష్టం ఒకటి వెధవా?' కోపంగా అంది సరళ.

'ఆకలేస్తుందే! అన్నంపెట్టు' ఏడుస్తూ అన్నాడు వాసు.

'ఎప్పుడూ నీ పంతమే! చెప్పిన మాట వినిపించుకోవు కదా! తగలడు వడ్డిస్తాను' విసుక్కుంది సరళ.

భోజనంచేసి బయటికి వెళ్ళిపోయాడు ఎనిమిదేళ్ళ వాసు!

'వాడు ఇంకా ఎప్పటికి మారతాడో!' మనసులో అనుకుంది వాసు వెళ్ళినవైపు చూస్తూ.

* * *

'నాన్నా!'

'నోర్ముయ్ వెధవా! ఎప్పుడూ నాన్న, నాన్నా అంటావే తప్ప నీ నోటి వెంట మరో మాట రావా!'

'నాన్నను నాన్నని కాక మరేమనిపిలుస్తారు' అమాయకంగా అడిగాడు వాసు.

'నాన్న...నాన్న...అన్నావంటే చంపేస్తాను ఎప్పుడొస్తుందిరా నీకు బుద్ధి!'

'అలా చెప్పండి వాడికి బుద్ధి' ఇంటి పనులు ముగించుకొచ్చిన సరళ అంది భర్తతో.

'నాన్నను నాన్నా అనే పిలుస్తాను! అమ్మను అమ్మా అనే పిలుస్తాను' తండ్రి వడిలో కూర్చుంటూ అన్నాడు వాసు.

'మీ గారాబంవల్లే వీడు యిలా తయారయ్యాడు' భర్తను మందలిస్తున్నట్లుగా అంది సరళ.

'ఊర్కో సరళా! వీడే మారతాడు.'

'బాగానే మారతాడు! ఎదురింటి శారదగారి పిల్లల్ని చూడండి! ఇంతక్కా 'మమ్మీ-డాడీ!' అని ఎంత ముద్దుగా పిలుస్తారో! వీడూ వున్నాడు మొద్దులా అమ్మా–నాన్న

అంటాడేగానీ మమ్మీ-డాడీ అని చావడు కదా' వాసు నెత్తిన మొట్టికాయ వేస్తూ అంది సరళ!

మర్నాడు...

ఆదివారం...

'వాసూ...ఇలా రా!'

'చందమామ చదువుకుంటున్నానమ్మా!'

'మళ్ళీ అమ్మే వచ్చింది నీ నోటివెంట. ఈ రోజు ఎలాగైనా నీ నోటివెంట 'మమ్మీ' అని పలికిస్తాను' కోపంగా వాసు దగ్గరకు వస్తూ అంది సరళ.

'అమ్మా! ఈ కథ ఎంత బాగుందో తెలుసా! రాజకుమారుడు వేటకువెళ్ళి...'

ఈసారి సరళ కోపం తారాస్థాయికి వెగిచింది.

'రాస్కెల్...వేలకు వేలు ఖర్చుపెట్టి కెన్వెంటులో, చదివిస్తున్నది నీ నోటి వెంట అమ్మా...బామ్మా అని పిలిపించుకోడానికి కాదు. మమ్మీ! అని అందంగా పిలుపించుకోవడానికి. అయినా నువ్విలా చచ్చు తెలుగులో అమ్మా అని పిలుస్తావని తెలిస్తే ఎలిమెంటరీ స్కూల్‌లోనే జేర్పిందుము' కోపంగా అంది సరళ.

'అమ్మా అంటే తప్పేముంది!'

'నీకు తప్పేమిట్రా వెధవా! నువ్వు అమ్మా అని పిలిస్తే నాకు చిన్నతనం! వెధవ తెలుగు నువ్వూను! అమ్మట... అమ్మ!'

'అమ్మా! అన్నంపెట్టు' చందమామను పక్కన పడేస్తూ అన్నాడు వాసు.

ఈసారి సరళ ఊర్కోలేకపోయింది. వాసు వీపుమీద నాలుగు అంటించింది.

'అమ్మా' అంటూ గట్టిగా రాగం తీసాడు వాసు.

'నీకు ఈవేళ అన్నం పెట్టేది లేదు. ఉంటే వుండు... చస్తే చావు. ఎవరినైనా చెప్పొచ్చుగానీ నీకు చెప్పలేం.'

విపరీతంగా ఆకలివేస్తోంది వాసుకి. మనసు బాధగా రోదించింది తల్లి మాటలకు. ఆకలితో నిద్రపోయాడు.

నిద్రపోతున్న వాసుని తట్టి లేపింది సరళ.

Phone : 26065 Tel : SANTHI STAR

Santhi Diamonds

Prop : B. K. N. KANNAN


37, Big Sowrastra Street, TIRUCHIRAPALLI - 620 008.

శాంతి వజ్రములు

మేము అత్యుత్తమమైన బెర్లీన్ స్టార్ డబుల్ కటింగ్

శాంతి స్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్ని

తయారిస్తున్నాము.



రసాయనిక వజ్రాలను తయారించుటలో

మాదొక ప్రత్యేకత.

'అమ్మా...ఆకలి' నీరసంగా అన్నాడు వాసు.

'వెధవ బీద అరుపులు అరిచావంటే చంపుతాను. మమ్మీ అంటేనే నీకు అన్నం పెట్టేది' కోప్పడుతూ అంది సరళ.

'మమ్మీ అని పిలవటం ఇష్టం వుండదు. అమ్మా అనే పిలుస్తాను' ఏడుస్తూ అన్నాడు వాసు.

'మళ్ళీ మొదటి కొచ్చింది నీ వ్యవహారం' తొడపాశం పెట్టింది కోపంగా సరళ.

ఏడుస్తూ నిద్రపోయాడు ఉపవాసంతో.

* * *

'అంత నీరసంగా ఉన్నావేం వాసూ?' కాన్వెంట్ టీచర్ ప్రశ్న!

'మా అమ్మగారు కోప్పడ్డారు. భోజనం కూడా చేయ లేదు' బిక్కమొహం వేస్తూ అన్నాడు వాసు.

'అరె అలాగా! ఏమయినా తప్పుపని చేసావా?' వాసు వంక అనుమానంగా చూస్తూ అంది టీచర్.

వాసు జవాబు చెప్పాడు.

* * *

'నమస్కారం సరళా దేవిగారు!'

'కూర్చోండి! ఏమిటి ఇలా వచ్చారు' టీచర్‌కి ప్రతి నమస్కారం చేస్తూ అంది సరళ.

'నిన్న జరిగిన విషయం వాసు చెప్పాడు.'

'వెధవ! అక్కడ కూడా చెప్పాడన్నమాట' టీచర్ ప్రక్కనేవున్న వాసువంక కోపంగా చూస్తూ అంది.

'చిన్న పిల్లలకు పెద్ద శిక్షలు వేయకూడదండి!' సరళ వంక చూస్తూ అంది.

'మీరన్నదాంట్లో నిజముందనుకోండి! అయినా మా వాసుకి పట్టింపు బాగా ఎక్కువ. ఇంటివద్ద నన్ను రోజూ విసిగించేస్తున్నాడనుకోండి.'

'అమ్మా! అని అనడం కూడా మీ దృష్టిలో విసిగించేనా' సూటిగా అంది టీచర్.

'మీరు మా వాసుకి ఇంగ్లీషు నేర్పుతారు. ఇంటివద్ద మమ్మీ-డాడి అని పిలవాలి అంటూ బోధించరా?' టీచర్ వైపు చూస్తూ అంది సరళ.

'ఇంగ్లీషుతోపాటు తెలుగు...హిందీ కూడా నేర్పుతాం! అయినా మిగిలిన భాషలు మాతృభాషకు చాటి రావు. తల్లి దండ్రు లందరూ అమ్మా-నాన్న అని పిలిపించుకోవాలని ఆరాటపడతారు. మీరు మాత్రం మమ్మీ-డాడీ అని పిలిపించుకోవడం కోసం వాసుని దండించినంత మాత్రాన ప్రవర్తన మారదు! సరికదా పట్టింపు పెరుగుతుంది. కాన్వెంటుచేరి తెలుగు భాషను మర్చిపోతున్నారని చాలా మంది గోలపెడుతున్నారు. వాసు మాత్రం 'అమ్మా' అని తీయటి భాషలో పిలుస్తుంటే వాసుని మీరు అసహ్యించుకుంటున్నారు. మీరు వాసుని కాన్వెంటులో చేర్పించటం మమ్మీ అని పిలిపించుకోవడం కారణం కాకూడదు. వాసు రేపటి భవిష్యత్తు పునాదికి కారణం కావాలి. మా కాన్వెంటులో వాసు చాలా చురుకైనవాడు. తెలివైనవాడు. అందరిలోనూ బాగా చదివేవాడు. 'అమ్మా' అని పిలుపించుకునే భాగ్యం ఏ కొందరికో కలుగుతుంది. అందులో మీరూ ఒకరు. వాసుని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను వస్తాను.'

టీచర్ వెళుతున్న వైపు చూస్తూ వుండిపోయింది సరళ.

మీ సంతృప్తికి...
మేము తయారిస్తున్న ప్రత్యేకమైన రకాలు!!
* మ్యూసిక్ ఫైన్
* జెనీవా ఫైన్
* పాయల్ ఫైన్
* కూల్‌టెక్స్ ఫైన్
* షోలె ఫైన్
* వైలెట్ ఫైన్

Geneva
TIRUPUR 638604

Regd. No.
A. 29259/80

—: తయారించువారు :—

Phone : 22891

GENEVA KNITTERS, Stans Road 1st Street, TIRUPUR-638 602